# G20 Extraordinary Leaders' Summit on Afghanistan

October 11, 2021

## ఆఫ్ఘనిస్థాన్‌పై జీ20 నేతల అసాధారణ సదస్సు

అక్టోబర్ 11, 2021

1. జీ20కి అధ్యక్షత వహిస్తున్న ఇటలీ ఆహ్వానం మేరకు అక్టోబర్ 12న ఆఫ్ఘనిస్థాన్‌పై వర్చువల్‌గా జరగబోయే జీ20 నేతల అసాధారణ సదస్సులో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. జీ20 అధ్యక్ష హోదాలో ఇటలీ ఈ సదస్సును నిర్వహిస్తోంది.

2. మానవతా కోణంలో అవసరాలను తీర్చడం, ప్రాథమిక సేవలు ఇంకా జీవనోపాధి అందుబాటులోకి తేవడంపై ప్రతిస్పందన; ఉగ్రవాదంపై పోరు మరియు భద్రత; మొబిలిటీ, వలసలు మరియు మానవ హక్కులపై చర్చలు ఈ సమావేశం ఎజెండాలో ఉంటాయి.

3. ప్రధాని గతంలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఎస్‌సీవో – సీఎస్‌టీవో సదస్సులో పాల్గొన్నారు.  న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి (యూఎన్) జనరల్ అసెంబ్లీ సందర్భంగా ఆఫ్ఘనిస్థాన్‌పై జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ పాల్గొన్నారు.

4. ప్రపంచంలోనే 20 భారీ ఆర్థిక వ్యవస్థలు జీ20లో సభ్య దేశలుగా ఉన్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో దిగజారుతున్న మానవతా సంక్షోభ పరిస్థితులను చర్చించేందుకు ఐక్యరాజ్యసమితితో సహా దాని ఏజెన్సీల వంటి బహుళపక్ష సంస్థల మధ్య, అంతర్జాతీయ మరియు ప్రాంతీయ శక్తుల మధ్య అంతర్జాతీయంగా ఏకాభిప్రాయం సాధించడంలోనూ, సమన్వయపర్చడంలోనూ ఈ వేదిక కీలకంగా సహాయపడనుంది.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 11, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.